# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 05 జూన్, 2026 | పేజీలు :08


## మహిళా డెయిరీ అభివృద్ధి పనులు వేగవంతం



వివరాలు మెయిన్‌లో...

### ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లక్ష్యం

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి




**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించడం, గ్రామాలను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ఉరుగొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలను చేరవేసే అత్యంత ప్రభావవంతమైన వేదికలని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని, పంట మార్పిడి విధానాలను పాటించాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై అవగాహన పెంపొందించుకుని అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఇంట్లో తడి–పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు పెంపొందించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ఊరుగొండనుఆదర్శ గ్రామంగా, జాతీయ పంచాయతీ అవార్డులకు అర్హత సాధించే స్థాయికి తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సీజనల్ వ్యాధుల నివారణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆవిష్కరించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారులు, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యాల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.అంతకుముందు దామెర మండలంఓగులాపూర్ గ్రామంలోని కంపోస్ట్ షెడ్ లోనిర్వహిస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్, చెత్త నుంచి కంపోస్ట్ ఎరువుల తయారీ ప్రక్రియను మరింత మెరుగుపరచి నాణ్యమైన సేంద్రియ ఎరువులు ఉత్పత్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉరుగొండలో నిర్వహించిన బడిబాట ర్యాలీలోకలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి బడీఈడు పల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలని, ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల వంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, రవి యాదవ్, డీఆర్డీఓ మేన శ్రీను, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, జెడ్పి సీఈఓ శేషాద్రి, డీఈఓ గిరిరాజ్ గౌడ్, అడిషనల్ డిఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, మండల స్థాయి వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 5 నుండి7 వరకు రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ క్రీడ పోటీలను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ, 5, 6, 7 మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీలకు రాష్ట్రస్థాయిలో సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రీడాకారులు రానున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో బాస్కెట్బాల్ క్రీడలు నిర్వహించలేదని, ఈసారి భూపాలపల్లి జిల్లా కేంద్రం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల నుండి

# ధాన్యాన్ని తరలించాలి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రైతు సేవా లైసెన్సులు : జనగామ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



**ప్రజాపక్షం/జనగామ :** కొనుగోలు కేంద్రాల్లోన్ని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోళ్లు, రవాణా ప్రక్రియ చివరి దశలో ఉన్నందున అధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలన్నారు. ఇప్పటికి 30వేల 164 మంది రైతుల నుండి 191775.700 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయగా 183606.080 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. 29వేల 317 మంది రైతుల ఖాతాల్లో 348.99 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. 151739 మెట్రిక్ టనునల ధాన్యం ఓసిఎంఎస్‌లో నమోదు చేశామన్నారు. ఎక్కువ ధాన్యం ఉన్న కొనుగోలు కేంద్రాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, మిల్లుల వద్ద అన్‌లోడ్ చేసే ప్రయత్నం చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద నిలిచిపోయిన లారీలు, ట్రాక్టర్లు, వెంటనే దిగుమగి చేయించాలని, వెల్దండ, వడ్లకొండ, అశ్వరావుపల్లి, రామన్నగూడెం, ఎడునూతుల, పాకాల, చిల్పూర్, నష్కల్, రాజవరం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు సైతం సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్‌డిఓ భాస్కర్, డిఎంఓ రామకృష్ణ, పౌరసరఫరాల సంస్థ డిఎం హతిరామ్, డిసిఎస్ఓ సురేష్‌రెడ్డి, డిసిఓ కరుణ, రవాణా శాఖ అధికారి శిల్ప, వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్ అకస్మికంతా తనిఖీ చేశారు. బచ్చన్నపేట మండలంలోని అలీంపూర్, కొడవటూర్, తమ్మడపల్లి, నర్మెట మండలంలోని వెల్దండ గ్రామాల్లో గల కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసి, గన్నీ సంచులు, ధాన్యం కొనుగోలు, తరింపుపై పలు సూచనలు చేశారు. వెంటనే ధాన్యం తరించాలని ఆదేశించారు.

**62 ఫర్టిలైజర్ షాపులకు లైసెన్సులు**

జనగామ జిల్లాలో ఒకే రోజు మహిళా శక్తి రైతు సేవా కేంద్రాలకు లైసెన్సులు జారీ చేశారు. 62 షాపులకు లైసెన్సులు జారీ చేసి ఈపాస్ మిషన్లు అందజేశారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ పాస్ మిషనర్ల పంపిణీ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల్ని కోటీశ్వరుల్ని చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా శక్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 62 మహిళా శక్తి రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు అవసరమైన అన్ని సేవలు వేగంగా సులభంగా అందెలా ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కేంద్రాల్లో కేవలం ఎరువుల లైసెన్స్‌లే కాకుండా విత్తన, ఎరువులు, పురుగుల మందుల లైసెన్సులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు సరఫరా చేసే లావాదేవీలపై రికార్డులు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేస్తే భవిష్యత్తులో మరిన్ని వ్యవసాయ సేవలు,పరికరాలు, ట్రాక్టర్లు, వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని, ఏపిడి నూరోద్దిన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎంఎ తెలుగుకోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో రెగ్యూలర్ ఎం.ఏ తెలుగుకోర్సుల్లో ప్రవేశం పొందడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పలు పీజీ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో 2026 2027 విద్యాసంవత్సరానికి ఎం.ఏ తెలుగు కోర్సుల్లో ప్రవేశం పొందడానికి ఆసక్తి గల అభ్యర్థులు తెలుగు విశ్వవిద్యాలయం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.వివరాలు WWW. telug uuniv ersity.ac.in, WWW.pstucet.org తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 2026:జూన్ 24లోగా సాధారణ రుసుముతో, 2026 జూన్ 30 వరకు ఆలస్యరుసుముతో సమర్పించాలని తెలిపారు. వివరాల కోసం 9989417299, 9989139136. 7989385451 సెల్ నెంబర్ ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## ఇన్స్ట్రక్టర్లు,ఆయాల నియామకానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి గాను నడికూడ మండలంలో నూతనంగా ప్రారంభించబడిన ప్రీ ప్రైమరీ చర్లపల్లి గ్రామ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లు,ఆయాల పోస్టులను వేతన ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు,నియామకాలు చేపట్టబడనున్నాయని అర్హులైన అభ్యర్థులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పాఠశాలలకు దరఖాస్తు చేసుకోవచ్చునని అయితే ఎంపిక ప్రక్రియలో సంబంధిత పాఠశాల ఉన్న గ్రామం/హాబిటేషన్‌కు చెందిన స్థానిక (నేటివిటీ ) అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు నమూనాను పూర్తి చేసి అవసరమైన ధృవపత్రాలతో పాటు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలని దరఖాస్తులు 08062026 సమర్పణకు చివరి తేదీ అని,అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని మండల విద్యాశాఖాధికారి హనుమంతరావు కోరారు.

## ధర్మారంలో బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం /నడికూడ:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికూడ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దోంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడికూడ మండలం ధర్మారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల తరఫున నాణ్యమైన విద్యను అందిస్తామని నడికూడ ఉన్నత పాఠశాలలో మంచి ప్రయోగశాల గ్రంథాలయం విశాలమైన ఆటస్థలం ఉన్నాయని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జయ,శివ చేతన్,శివకుమార్,జ్యోత్స్న,శారద పాల్గొన్నారు.

# పంట అవశేషాల కాల్చివేతపై సంపూర్ణ నిషేధం

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, నేల సారవంతత తగ్గిపోవడం, ప్రజారోగ్యం ప్రమాదంలో పడటం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పంట వ్యర్థాల కాల్చివేతను తక్షణమే నిషేధిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు.వ్యవసాయ పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల హానికర వాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం, మానవ జీవనం, రహదారి భద్రత మరియు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతే కాకుండా భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు నశించి భూసారం క్షీణిస్తుందని తెలిపారు.ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా శాంతిభద్రతల దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీ ఎన్ ఎస్ఎస్)2023 సెక్షన్ 163 కింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ భూములు, పొలాల్లో పంట అవశేషాల కాల్చివేతను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)2023 సెక్షన్ 223 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉల్లంఘన వల్ల ప్రజలకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు లేదా మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగితే జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంట కోతల సమయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం కాలుష్య రహితంగా, ప్రతి పొలం సారవంతంగా ఉండేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.

# వ్యాధుల చికిత్సలో నూతన ప్రమాణాలు

### యశోద వైద్యుడు మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ యశ్వంత్ రెడ్డి




**ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :** యశోద ఆసుపత్రుల గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ బృందం జీర్ణవ్యవస్థ, కాలేయం, ప్యాంక్రియాస్, పిత్తనాళాలకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో అత్యాధునిక సేవలను అందిస్తోందని యశోద వైద్యులు మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ యశ్వంత్ రెడ్డి తెలిపారు.గురువారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎండోస్కోపీ, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ ఈస్ , ఏర్సీపీ వంటి సాంకేతికతలతో పాటు థర్డ్‌స్పేస్ ఎండోస్కోపీలో కూడా విశేష నైపుణ్యాన్ని కలిగి ఉందన్నారు.ప్రారంభ దశలో గుర్తించిన జీర్ణాశయ క్యాన్సర్లు, ప్రీక్యాన్సర్ గడ్డలను శస్త్రచికిత్స అవసరం లేకుండా ఎండోస్కోపిక్ సబ్‌మ్యూకోసల్ డిసెక్షన్ ఎస్డ్ ద్వారా తొలగించే సేవలు అందుబాటులో ఉన్నాయని, అకలేసియా వంటి మింగుడుకు సంబంధించిన వ్యాధులకు పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ పోయెమ్ , గేర్డ్ చికిత్సకు ఆంటీరిఫ్లక్స్ మ్యూకోసెక్టమీ అర్మా వంటి అధునాతన ఎండోస్కోపిక్ విధానాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయన్నారు.సాధారణ ఎండోస్కోపీతో చేరుకోలేని చిన్న పేగు వ్యాధుల నిర్ధారణ కోసం క్యాప్సూల్ ఎండోస్కోపీ, అలాగే చిన్న పేగులో రక్తస్రావం, పాలిప్స్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నిర్ధారణ, చికిత్స కోసం బెలూన్ ఎంటెరోస్కోపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, కాలేయ వైఫల్యం లివర్ ఫెయిల్యూర్ వంటి ప్రాణాపాయ పరిస్థితుల నిర్వహణలో ప్లాస్మా ఎక్స్ఛేంజ్ ప్లెక్సీ, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి ప్రాణరక్షక చికిత్సలను అందిస్తూ అనేక మంది రోగులకు కొత్త జీవితం ప్రసాదిస్తున్నామన్నారు. పునరావృతమయ్యే, మందులకు లొంగని క్లోస్ట్రిడియోయిడ్స్ డిఫిసైల్ క్లోస్ట్రీడియోడ్స్ డిఫసిలే ఇన్‌ఫెక్షన్ చికిత్స కోసం ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ ఫమిట్ వంటి అత్యాధునిక చికిత్సా విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ఫ్యాటీ లివర్, సిరోసిస్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ ఐబీడ్ , జీర్ణాశయ రక్తస్రావం, ప్యాంక్రియాటిక్, బిలియరీ వ్యాధుల నిర్వహణలో మా బృందం విశేష అనుభవాన్ని కలిగి ఉందన్నారు. అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యులు, బహుళ విభాగాల సమన్వయం, రోగికేంద్రీకృత సేవలతో యశోద గ్యాస్ట్రోఎంటరాలజీ హెపటాలజీ విభాగం ప్రపంచ స్థాయి వైద్యసేవలను అందిస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ నరేష్,రాజ్‌కుమార్,స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వ్యాపారస్తులు ఎవరైనా పాఠశాల, కళాశాల, ఇతర విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలు జీవితం తప్పదని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. మరి కొన్ని రోజుల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రీఓపెనింగ్కు సిద్ధమవుతున్నాయి. అయితే, స్కూళ్లు, కాలేజీల పరిసరాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలు స్టూడెంట్లను చెడు అలవాట్ల వైపు మళ్లిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. గుట్కా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల వమేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. మైనర్లు, స్కూల్ స్టూడెంట్లకు గుట్కా, సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, ఇతర దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూళ్లు, కాలేజీల పరిసరాలను టొబాకో ఫ్రీ జోన్లుగా మార్చేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకొనేందుకు సిద్ధమయ్యారు.ఇందులో భాగం విద్యా సంస్థ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులను నిషేధమని తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాట్లకు బానిసలుగా మారకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యా సంస్థ పరిసరాల్లో పొగాకు విక్రయాలు నిషేదించబడ్డాయని. ఎవరైనా విద్యా సంస్థల వద్ద విక్రయాలపాల్పడితే సిగిరెట్ అండ్ ఆదర్ టొబాకో ప్రొడక్ట్స్ 2003 యాక్ట్ క్రింద చర్యలు తీసుకోబడుతాయని, అలాగే మైనర్లకు కూడా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జస్టిస్ జువైనల్ యాక్ట్ 2015 యాక్ట్ 77 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఎవరైన విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సి సి ఆర్ బి ఏసీపీ డేవిడ్ రాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సుజాత, ఏ. ఎస్. ఐ రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలని హనుమ కొండ జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర రైతులకు సూచించారు. హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అనంత సాగర్, సీతంపేట గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభలునిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే పర్యావరణ,ఆరోగ్య నేలసారంపై ప్రతికూల ప్రభావాల గురించి రైతులకు వివరించారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.నీటిలభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించి, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివోసుమన వాణి .మండల వ్యవసాయ శాఖ అధికారి అనురాధ హెచ్ఓ,సుస్మిత, ఎఇఒ సాయి,పంచాయతీ కారదర్శులు అనూష,సరిత ఇతర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నెక్కొండలో బదిలీల పరంపర...

**ప్రజాపక్షం/నెక్కొండ:**రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల ప్రక్రియను వేగవంతం చేసిన నేపథ్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కూడా అధికారుల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నెక్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్(పిఆర్ ఏఈ)గా విధులు నిర్వహిస్తున్న రాజ్ కుమార్ బదిలీపై నర్సంపేటకు వెళ్ళారు. ఆయన స్థానంలో కమలాపూర్ మండలం నుండి బదిలీపై వచ్చిన ఆర్ మధు నెక్కొండలో పిఆర్ ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో అభివృద్ధి పనుల అమలు, గ్రామీణ మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని ఆర్ మధు తెలిపారు. అదేవిధంగా మండల(ఎంపిఓ)గా శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో నెక్కొండలో సేవలందించిన ఆయన అనంతరం దుగ్గొండి మండలానికి బదిలీపై వెళ్ళారు. ప్రస్తుతం తిరిగి నెక్కొండకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించడం విశేషంగా మారింది. ఇంతకుముందు ఎంపిఓగా పనిచేసిన అధికారిని ఖమ్మం జిల్లాకు డిప్యూటేషన్‌పై వెళ్ళడంతో నెక్కొండ ఎంపిఓ పదవి ఖాళీ అయ్యింది. ఈ ఖాళీని భర్తీ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు శ్రీధర్‌ను నియమించారు. ఆయన రాకతో మడల పరిపాలన వ్యవహారాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న బదిలీల పరంపరలో భాగంగా నెక్కొండ మండలంలో చోటు చేసుకున్న ఈ మార్పులు స్థానిక పరిపాలనకు కొత్త ఊపునిస్తాయని భావిస్తున్నారు.

## మహిళా శక్తి ఫర్టిలైజర్స్ షాపులు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మహిళల ఆర్థిక సాధికారతకు, రైతులకు నాణ్యమైన ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంతో మండలంలోని గూడూరు, చెన్నూర్, విష్ణుపురం, ఈరవెన్ను గ్రామాలలో మహిళా శక్తి ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా శక్తి ఫర్టిలైజర్ షాపుల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వరూప, పుల్లయ్య, శ్రీనివాస్, రజిత, యాకయ్య, అనూష, కుమారస్వామి, విమలమ్మ, ఏపీఎం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## యువత క్రీడలలో ముందుండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** యువత గ్రామీణ ప్రాంత క్రీడలలో ముందుండాలని గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అయ్యంగారిపెల్లిలో గ్రామీణ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలలో పాల్గొని ముందుండాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వారికి ప్రోత్సాహం అందించేందుకు గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి పంచాయితి లోని యువకులకు క్రికెట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలి



**ప్రజాపక్షం/జనగామటౌన్:** ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని మూ డో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి సూచించారు. రోడ్లపై ఖాళీ స్థలాలలో చెత్త వేయకుండా వా ర్డును పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు స హకరించాలని కోరారు. ప్రజాపాలన 99 రో జుల కార్యచరణలో భాగంగా గురువారం మూ డో వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య చర్యలు, మురికి కాలువల శుభ్రత, వీధి లైట్ల నిర్వహణ, తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, తదితర సమస్యల పరిష్కారానికి వార్డు సభలు వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నిఖిల్ రెడ్డి, హాస్పిటల్ ఇంచార్జి డా. అనురాధ, అధికారులు బాబు, కృష్ణ, ఉదయ్, యా కూబ్, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బూడి ద గోపి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, తదితరు లు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిల్లా పుష్పలీల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య , మాజీ ఎంపీటీసీ జాకీర్, ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, నాయకులు వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట వార్డు సభ్యులు మురళి, అశోక్, నాగేష్, నాయకులు ఎల్లయ్య, సురేష్, నిఖిల్, వెంకన్న, కుమార్, ఉపేందర్, కిషన్, నరేష్, మల్లేష్, అంజయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రానికి చెందిన కొత్త శ్రీనివాస్ రెడ్డి (77) వడదెబ్బకు గురై మృతి చెందాడు. రేకుల ఇంటిలో నివసిస్తున్న ఆయన గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న భానుడి వేడిని తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలో పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించొద్దు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ వేధించరాదని జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ ప్రైవేటు పాఠశాలల యజమానులకు సూచించారు. మండల కేంద్రములోని స్కిల్ స్టార్క్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలో నిప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు,కరస్పాండెంట్లతోగురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి గిరిరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూప్రైవేటు పాఠశాలలు పాటించాల్సిన నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జీవో ఎంఎస్ నెం.1, విద్యా, తేదీ 01011994 ప్రకార ం నిర్దేశించిన నిబంధనలను ప్రతి ప్రైవే టు పాఠశాల తప్పనిసరిగా అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై చర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు. పాఠశాలలకు చెందిన బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించాలని సూచించారు. విద్యార్థులభద్రతకుఅత్యంతప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలల్లో తగిన భద్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు.ఫీజుల వసూళ్ల విషయంలో విద్యార్థులను వే ధించడం బాలల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో గవర్నింగ్ బాడీ స మావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, వాటితీ ర్మానాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలని సూచించారు. గవర్నింగ్ బాడీ తీర్మానించిన వి ధంగానే ఫీజులను నిర్ధారించాలని ఫీజు వివరాలను నో టీసు బోర్డు పై ప్రదర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికా రి తెలిపారు. అలాగే బూట్లు, సాక్స్ వంటి వస్తువులను పాఠశాలల ద్వారా విక్రయించరాదని, వాటి కొనుగోలుకు కనీసం మూడు దుకాణాలను సూచించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమకు నచ్చిన చోట నుంచి ఈ వస్తువులను కొనుగోలు చేసినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వేధించరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సీఎంఓ సుమాదేవి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహే ష్, హనుమకొండ మరి యు కాజీపేట మండల విద్యాశాఖ అధికారు లునె ప్రూ, కరస్పాండెంట్లు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రభుత్వ పాఠశాలు, జూనియర్ కళాశాలలు, కెజిబివి, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలు, కేజీబీవీ తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర పాఠశాలల్లో విద్యార్థులు నమోదు తదితర అంశాలపై ఎంఈఓలు, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్, మోడల్ రెసిడెన్షియల్ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను మోదుకు కృషి చేయాలని తెలిపారు. విద్యా అంశాల ఇండికేటర్స్ లో జిల్లా ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రాల నిర్మాణం చేపట్టాలని ఎందుకు ఆలస్యం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలు, వసతి గృహాల్లో సీట్స్ ఉన్నాయి కానీ విద్యార్థులు నమోదు కావడం లేదని విద్యార్థులు నమోదుకు ఫోకస్ చేయాలని తెలిపారు. పారామీటర్ల నమోదులో అపసత్వ వహిస్తే డిస్ ప్లీనరీ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచినీరు సివిల్ వర్క్స్ తదితర అంశాలపై టీజి డబ్ల్యూఈఐడిసి అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ యొక్క జిల్లా పోర్టల్ https: //deojayashankarbhupalpally.com/ను ఆవిష్కరించారు . ఈ పోర్టల్ ద్వారా విద్యాశాఖ యొక్క సమగ్ర సమాచారం తెలుసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , ఇం టర్మీడియట్ అధికారి వెంకన్న, ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కెజిబివి, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న 21 రకాల వస్తువులతో కూడిన విద్యా కిట్,అల్పాహార పథకం,మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రూ.6,000 రవాణా భత్యం, వివిధ రకాలస్కాలర్‌షిప్‌లు తదితర సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ మాట్లాడుతూ, చిన్నతనం నుండే పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు కుటుంబాలు అధికంగా ఖర్చు చేస్తున్నాయన్నారు. గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్ మాట్లాడుతూ..నేటి ప్రభు త్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, పోషకాహారం వంటి అనేక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల అన్నారం ప్రధానోపాధ్యాయులు హట్కర్ ర త న్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన వేదికలుగా మారాయని, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవిత నైపుణ్యాల అ భివృద్ధికి కూడా ప్ర త్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్య పై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ పర్శవేన సమ్మ య్య, పంచాయతీ కార్యదర్శి కుమార స్వా మి,సిఆర్పీలు బానయ్య, సతీష్, స్థానిక పాఠశాల ప్రధానోపాద్యులు హట్కర్ ర తన్ సింగ్, వార్డు సభ్యులు, స్థానికలు పాల్గొన్నారు.

## మండల ఫర్టిలైజర్స్, సీడ్స్ డీలర్స్ యొక్క నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్ మండల ఫర్టిలైజర్స్, సీడ్స్, ఫెసిసైడ్స్ డీలర్స్ యొక్క నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎదులాపురం మదన్మోహన్, కార్యదర్శిగా నెల్లుట్ల అజయ్ కుమార్, కోశాదికారిగా అంచూరి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ మండలంలో ఫర్టిలైజర్ డీలర్లకు సంబంధించిన సమస్యలపై ప్రతి విషయంలో సహకరిస్తానని వారు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలు అందించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎంఆర్‌వోకు వినతిపత్రం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ఎంఆర్‌వోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం రోహిణి కార్తె మొదలై వారం రోజులు గడుస్తుందని కావున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ అదికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి అధిక దిగుబడులకు సూచనలు ఇవ్వాలని, గ్రామస్థాయిలో నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులపై సదస్సులు నిర్వహించి, అధిక దిగుబడులకు సూచనలు ఇవ్వాలని, గ్రామస్థాయిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులపై సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రహ్మతుల్లా, జీడి ఎల్లయ్య, బూర్ల మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మురళి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల సీనియర్ రిపోర్టర్ తేలుకంటి మురళి తీవ్ర అనారోగ్యానికి గురై, ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి గురువారం మురళి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండె ఆపరేషన్ కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలుస్తూ సతీష్ రెడ్డి కి రూ.10వేల తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అద్యక్షుడు ఫిరోజ్, బీఆర్ఎస్ నాయకులు రాజు గౌ డ్, పరుశరాములు, కరుణాకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని గుండ్రాత్ పల్లి గ్రామంలో విషాదకర సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుండ్రాత్ పల్లి గ్రామానికిచెందిన నగునూరి శ్రీనివాస్ అనే వ్యక్తి తనకు ఇందిరమ్మిల్లు మంజూరు కాలేదనే మనస్తాపంతో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు స్థానికులు తెలిపిన వివరాల ప్ర కా ర ం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తన పేరు లేకపోవడంతో శ్రీనివాస్ తీవ్ర మనస్తాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. శ్రీనివాస్ నుచికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తు తం శ్రీనివాస్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం,అర్హులై న ప్ర తి ఒక్కరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఒక్క ప్రాజెక్టు తేని దద్దమ్మలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

### కేటీఆర్‌కు సభ్యత, సంస్కారం లేదు

**ప్రజాపక్షం/జనగామ :** తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు తీసుకురాలేని దద్దమ్మలు కేంద్ర మంత్రలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్య మంత్రి కడియం శ్రీహరి మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఖాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేటీఆర్‌కు స ం స్కారం లేదని, అందుకే ఆయన చెల్లెలు కేటీఆర్‌ను విడిచి వెళ్లిందన్నారు. గురువారం స్టేషన్‌ఘనపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ప్రారంభించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన రైల్వే జోన్ ఆ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. తెలంగాణలో ఖాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజలు, రాజకీయ పార్టీలు కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ఖాజీపేట రైల్వే జోన్‌తో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. బొగ్గు నిల్వలు, అటవి సంపద, జల వనరులు సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. గత 12 ఏళ్లుగా బిజెపి తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే మోడీ, బిజెపికి ఇష్టం లేదని, అనేక ఆటంకాలు సృష్టించడంతో పాటు తె ల ంగాణ పట్ల వివక్ష చూపారని, చివరకు ఖాజీపేట రైల్వే డివిజన్ కూడా విస్మరించారన్నారు. కేంద్రం నుండి ఇ ప్ప టి వరకు ఒక్క ప్రాజెక్టు అయినా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. బండి సంజయ్ 13లక్షల కోట్లు తెచ్చామని చెప్పడం సిగ్గు చేటని, 13లక్షల కోట్లతో ఏ అభివృద్ధి పనులు చేశారో కిషన్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు, యూనివర్సిటీలు, జాతీయ ప్రాజెక్టు, బడ్జెట్‌లో వేల కోట్ల అదనపు నిధు లు ఇస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన వాటికి అందన ం గా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అకేటీర్ నీకు కొంచమైనా సిగ్గుందా..నీకు నాయకత్వ లక్షణాలు లేవనే నీ సొంత చెల్లెలు నిన్ను వదలి వెళ్లిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రం థాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, మార్కెట్ క మిటి ఛైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటి ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, జిల్లా స్థాయి నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డి, మండల స్థాయి నాయకులు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్న నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మగడ్డ తండా, ధరావత్ తండా గ్రామాలలో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో ధర్మగడ్డ తండా గ్రామ కమిటీ అధ్యక్షునిగా ముడా దేవేందర్, ధరావత్ తండా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బానోత్ కిరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొట్టెపాక శ్రీనివాస్

**ప్రజాపక్షం/ములుగు:** ఈ నెల 1వ తేదీన హన్మకొండలోని డాక్టర్ రామకృష్ణ హాస్పటల్‌లో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా ఇంచరల గ్రామానికి చెందిన కొట్టెపాక శ్రీనివాస్‌ని ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు. కాగా శ్రీనివాస్ గతంలో స్వేరోస్ నెట్‌వర్క్ లాంటి ఎన్నో విద్యార్థి సంఘాలలో జిల్లా స్థాయిలో పనిచేసే సమాజ హితం కోసం పాటుపడిన విషయం విధితమే. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మాదిగ సమాజ హక్కుల సాధన, ఎస్‌సి వర్గీకరణ అమలు, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత లక్ష్యంగా ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సంయుక్తంగా తెలిపారు. నియమితులైన నాయకులు తమ తమ నియోజకవర్గాలలో మాదిగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుకుగా పనిచేయాలని రాష్ట్ర నాయకత్వం సూచించింది. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సునీల్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, బాబు సార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చదన పరిరక్షణకు గ్రామసభలో ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామ రైతువేదికలో సోమవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు.గ్రామభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ పధకాలు అమలు తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పచ్చదనాన్ని పెంపోందించే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని సర్పంచ్ పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన అన్ని శాఖలు అశికారులు వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల

### బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్కు కోత విధించే జీవో నెంబర్ 7 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నేడు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు నిధులు విడుదల చేయక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ముందుకెళ్తూ రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయడం లేదని, విడుదల చేయకపోగా కొత్తగా జీవో నెంబర్ 7 నువ్వు తీసుకువచ్చి ఫీజు రియంబర్స్‌మెంట్ కు తూట్లు పొడిచే విధంగా కొర్రీలు పెట్టే విధంగా జీవో ఉన్నదన్నారు . వెంటనే జీవో నెంబర్ 7ను రద్దుచేసి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల జాప్యం అవడంతో చాలా కళాశాలలో మూతపడుతున్నాయని పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, కాంగ్రెస్ తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తూట్లు పడుతుందన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలన్నారు. రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడంతో కొన్ని కళాశాలలు విద్యార్థులను గెంటేస్తున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి గత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని లేకపోతే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తోట రమేష్, మెతుకు కుమార్, మంద రవి, తాటిపాముల అనిల్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికేనని తొర్రూరు తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎంపిడిఒ పూస వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అమ్మాపురం, పెద్దమంగ్య తండా, అమర్‌సింగ్ తండా, కొమ్మనపల్లి తండా, వెంకటాపురం, జమస్తాన్‌పురం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు ముద్దం సునీతా వీరారెడ్డి, జాటోతు రాంలాల్, భూక్య స్వరూప నరేందర్, జాటోతు గంగా నరేశ్, ధరావత్ విజయ రవి, సంకెపల్లి స్వాతి మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో వర్షాకాలం సన్నద్ధత, త్రాగునీరు, జల సంరక్షణపై చర్చించారు. పలు శాఖల ప్రతినిధులు వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల్లో లబ్దిదారులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు సక్రమంగా అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, త్రాగునీటిని వృథా చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉప్పల నర్సయ్య, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు సాయికిరణ్, పూర్ణచందర్, మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి.శ్రీకాంత్, ఉషారెడ్డి, మహేశ్, శివప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, గౌసియా, ఉప సర్పంచ్‌లు లింగన్నగౌడ్, మేఘ్యానాయక్, నవీన్‌నాయక్, సోమని, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్ వెబ్ కౌన్సిలింగ్‌లో ఉద్యోగుల అగచాట్లు

**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్ర వైద్య విధాన పరిషత్ వెబ్ కౌన్సిలింగ్ లో వేకెన్సీ పొజిషన్ ఆన్లైన్లో చూపించడం లేదు. ఉద్యోగులు సోమవారం నుంచి తమకు వెబ్ ఆన్లైన్ అందుబాటులోకి వస్తుందని చెప్పిన కమీషనరేట్ ఉద్యోగులు ఇప్పటికీ ఆప్షన్స్ ఇచ్చేందుకు ఉద్యోగులు కంప్యూటర్ ముందు కూర్చొని పడిగాడుపులు పడుతున్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం బదిలీలలో ఆన్ లైన్ విధానాన్ని తీసుకొచ్చింది. అయినా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు బదిలీలలో పారదర్శకంగా వ్యవహారించాల్సిన కొందరు ఉద్యోగులు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో బైటాయించి తమకు అనుకూలంగా, తమ అనుకూలంగా ఉద్యోగులకు నచ్చిన ఏరియాల్లో బదిలీలు జరుపుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపడుతున్నారు. ఎంత ఖర్చు ఐనా పర్వాలేదు కోరుకున్న చోటకు బదిలీ చేయించికునేందుకు కంప్యూటర్ సిస్టంలోనే బదిలీకి అనుకూలంగా ఇన్ఫర్మేషన్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆన్ లైన్ ప్రక్రియ మొదలై మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆన్ లైన్ లో ఖాళీల ఆప్షన్స్ చూపించడం లేదు. ఆన్ లైన్ లో వివరాలు తప్పుల తడకగా చూపించారాని ఉద్యోగులు వాపోతున్నారు. క్లియర్ క్రిస్టల్ బదిలీలు ఎక్కడ జరుగుతున్నాయో సమాచారము ఇచ్చే వాళ్ళు కరువయ్యారు. వెబ్ కౌన్సిలింగ్ లో వేకెన్సీ పోసిషన్ ఆన్ లైన్ లో చూపించడం లేదు. వాటి ముందు ఉద్యోగులు అన్నాహారాలు మాని కంప్యూటర్ ముందు కూర్చో వలసి వస్తుందని చెబుతున్నారు. ఆన్ లైన్ లో పెట్టిన లిస్ట్ పూర్తిగా తప్పుల తడకగా ఉందని వాపోతున్నారు. ఎన్ని తప్పులో అంత గందరగోళంగా ఉందని అంటున్నారు.

**సరెండర్ చేసిన వారిని బదిలీలలో** ఉద్యోగం లేక నిరుద్యోగులు ఇబ్బంది పడుతుంటే.... ఉద్యోగానికి రాని వ్యక్తిని వరంగల్ కలెక్టర్ సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆ ఆదేశాలను బేకతారు చేస్తూ ఆయనను బదిలీలో చేర్చింది. ఎక్కడ జాబ్ చేస్తూ కలెక్టర్ సరెండర్ చేసిందో ఆ ఉద్యోగి అక్కడే పోస్టింగ్ తీసు కునేందుకు ముమ్మర ప్రయత్నం జరుగుతున్నది. ఆలా జరిగితే ఇవి ఆన్ లైన్ బదిలీలా లేక ఆఫ్ లైన్ బదిలీలా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఆన్ లెన్ అంటేనే ఎలాంటి వ వ్యక్తి ప్రమేయం లేకుండా కంప్యూటర్ లో పొందు పరిచిన వివరాల ఆధారంగా బదిలీల ప్రక్రియ సజావుగా సాగాల్సి ఉంది. కానీ ఇక్క వెబ్ ఆప్షన్స్ ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఖాళీల వివరాలు ఆన్ లైన్ లో పొందు పర్చలేదు. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆన్ లైన్ వెబ్ క్లోజ్ చేస్తామన్నారు. ఖాళీలు ఎప్పుడు చూపిస్తారు.. పేరుకే ఆన్ లైన్ బదిలీలు జరిగేవన్ని తూ... తూ... మంత్రాంగంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపుదిద్దు కున్నట్టు అనిపిస్తుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎందుకు హైడ్ చేస్తున్నారు**

ఇన్ని పోస్టులు ఖాళీగానే ఉన్నాయి ఐనా వెబ్ ఆప్షన్ లో చూపించకుండా ఖాళీలను హైడ్ చేసి పెట్టారు. ఆ ఖాళీలు చూపించరా, ఎందుకు దాచి పెట్టారు.. అంటే ఆన్ లైన్ సిస్టం తప్పుగా చూపిస్తుంది అని సమర్ధించుకుంటున్నారు. సీనియారిటీ లేని వారిని వేశారని, సరెండర్ ఐన ఉద్యోగులను ట్రాన్స్ఫర్ కాలమ్ చూపిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా బదిలీలు చేపట్టాలని అనుకున్నా కొందరి ఉద్యోగుల లాబీయింగ్ తో అప్రతిష్ట ను మూట కట్టుకునేటట్టు కనబడుతున్నది.ఏదీ ఏమైనా పారదర్శకంగా బదిలీలు జరిగితే మంచిదని, లేని పక్షంలో మేమే కాదు మా సహా ఉద్యోగులు, బంధువులు మిత్రులతో కలిసి ప్రభుత్వానికి గుణ పాఠం చెబుతామణి హెచ్చరిస్తున్నారు. గత ప్రభుత్వం 317 తో ఎలా మట్టి కొట్టుక పోయిందో తెలియంది కాదని,ఈ విషయం మీద ప్రభుత్వం దృష్టి సారించాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు.

## నేడు ఇంచర్ల పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రత్యేక పర్యావరణ ఇతివృత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా జూన్ 5 ఉదయం 7.30గంటలకు ములుగు జిల్లాలోని ఇంచర్ల అర్బన్ పార్క్ వేదికగా ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ పర్యావరణ మహోత్సవానికి జిల్లాలోని ప్రముఖ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంపై ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నారు. హ్యూమన్ వైల్డలైఫ్ కన్ఫ్లిక్ట్‌లో నష్ట పోయిన వారికి చెక్కుల పంపిణీ, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగులు పంపిణీ చేయబడుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులు కోరారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విస్తల మొక్కల నాటకం

**ప్రజాపక్షం/గూడూరు;** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో మొక్కల నాటకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్నమాన్ని గ్రామసర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ పాల్గోని మొక్కలు నాటి పర్యావరణ తెలిపారు.పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.పచ్చదనాన్ని పెంపోందించడం ద్వారా స్వచ్చమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు.రాబోయే తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యమని అమె అన్నారు.వ్యర్థాల సక్రమ నిర్వహణతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని ప్లాస్టిక్ వినియోగాన్ని తగింగంచడం ద్వారా భూమిని రక్షించవచ్చని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుమల ఉపసర్పంచ్ చంటి స్వామి వార్డుసభ్యులు శ్రీను శిరీష రాజేష్ జ్యోతి మౌనిక వినోద్ ఆశా కార్యకర్తలు అంగన్ వాడీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటిలో మెరిసిన పోనుగోడు విద్యార్థులు

**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) పోనుగోడుకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రీపుల్ ఐటిలో ప్రవేశం సాధించి పాఠశాలకే కాకుండా మండలానికి కూడా గర్వకారణంగా నిలిచారు.ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఈశ్వర్ 560 మార్కులు శేఖర్ 559 మార్కులు సాధించి మండల స్థాయి టాపర్లుగా నిలిచారు.విద్యార్థుల ప్రతిభ కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో వారు బాసర ట్రీపుల్ ఐటిలో సీట్లు పోందడం విశేషమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చి అర్జున్‌రావు తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత లక్షాలను సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయని ఆయన పేర్కోన్నారు. ఈసందర్బంగా మండల విద్యాశాఖ అధికారి ఆడెపు సుజాత విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభచాటిన యశ్వంతిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన బాల్నే శ్రీనివాస్ కూతురు యశ్వంతిక కరీంనగర్ జిల్లాలోని రీజినల్ క్రీడా పాఠశాలలో టెన్ క్లాస్ చదువుతుంది.గురువారం వరంగల్‌ల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 44కేజీల జూడో పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించింది.అంతే కాకుండా ఈ నెల 10న చండీఘర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుంది,మండల కేంద్రం నుండి జాతీయ స్థాయి సోటీలకు బాలిక ఎంపిక కావడం పట్ల మండల ప్రజలతో పాటు,కుటుంబ సభ్యులు,సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ప్రణాళికా లక్ష్యంతోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామాలను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెల్లడమే రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణే ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధిని ప్రణాళికా లక్ష్యంతోనే అభివృద్ధి చెందుతాయని వేలేరు ఎంపిడిఒ కిషన్‌నాయక్ అన్నారు.గురువారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్యఅథిధిగా హాజరై గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు,గ్రామసభలు ప్రజలకు ప్రభుత్వ పథకాలు,సేవలను చేరవేసే అత్యంత ప్రభావవంతమైన వేదికలని పేర్కొన్నారు.ఈసంథర్భంగా మండలస్థాయికి చెందిన వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో విద్య,వైద్యం,పారిశుద్యం,పర్యావరణ పరిరక్షణ.గ్రామీణాభివృద్ధి,వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ,పంటవ్యర్థాల కాల్చివేత, విద్యుత్ వాడకం ,వ్యవసాయశాఖ సూచనలు మేరకు శాస్త్రీయ పద్దతుల్లో సాగు చేపట్టాలని పంటమార్పిడి విధానాలు పాటించాలని,ఎరువులు, పురుగుమందుల వినియోగంపై అవగాహన పెంపొందించుకుని అధికదిగుబడులు సాధించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో సాలీడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని,ప్రతిఇంట్లో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే అలవాటు పెంపొందించాలని సూచించారు.పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని సీజనల్ వ్యాదుల నివారణ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్దాలు,ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, మరియు డ్రగ్స్, సైబర్ నేరాలు, గంజాయి వాడకం, మైనర్లకు వాహనాలను అప్పగించడం వలనకలిగే అనర్దాలపై అవగాహన కల్పించారు.అనంతరం వేలేరు మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపిడిఒ కిషన్‌నాయక్, ఎంపిఒ బుచ్చిరెడ్డి, గ్రామపంచాయితీకార్యదర్శి విజయను శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి , ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,ఎంపిడిఒ కిషన్‌నాయక్, ఎంపిఒ బుచ్చిరెడ్డి, డా, మేఘన, ఎఒ కవిత,ఎపిఒ విజయ, పిఆర్ఎఇ రూప,విద్యుత్ శాఖ లైన్‌మెన్ బొల్లికొండ వెంకటేశ్వర్లు, హౌజింగ్ ఎఇ అభిలాష్, ఎసై ఎ సురేష్ మహిళా సంఘాల సభ్యులు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్రాన్ని అందిస్తున్న ఎంసిపిఐ(యూ) నాయకులు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మోదీ అనుసరిస్తున్న వినాశకర విధానాలతో నిరుద్యోగం , నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎంసిపిఐ(యూ) డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నాయకులు ఆందోళన చేపట్టి ఆర్డీవో ఉమారాణికి మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన మూడు దఫాల్లో అదే స్థాయిలో నిత్యవసర వస్తువుల ధరలను మూడంతలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని చేసి చిత్తశుద్ధి ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, మార్త సుధ, గణిపాక బిందు, కల్లేపల్లి రాకేష్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీత కుమారస్వామికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాకతీయ యూనివర్సిటీ పెగడపల్లి డబ్బాలు హనుమకొండ నగరం హనుమకొండ తాపి మేస్త్రిల సంక్షేమ సంఘం ఆఫీస్ లో అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమ కనుకయ్య, ఉపాధ్యక్షుడు దుబ్యాల రమేశ్, కోశాధికారి కాటపెల్లి రమేష్, సహాయ కోశాధికారి కౌంజుల రాకేష్,ప్రచార కార్యదర్శి,దొంపల మధు,సంఘం సభ్యులతో, కలిసి అందరి సమక్షంలో గత నెల 1 మేడే నాడు పంకెర్ల కుమారస్వామి యాదవ్, కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా హైదరాబాద్ రవింద్రాభారతి కళా మందిర్ లో శ్రమశక్తిఅవార్డు తీసుకున్న సందర్భంగా పంకెర్ల కుమారస్వామికి పూల మాల వేసి శాలువా కప్పి మేమోంటొతో ఘణంగా సత్కరించారు.అనంతరం, అధ్యక్ష, గుంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమ కనుకయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం గత 26 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చి ఎలాంటి సమస్య ఉన్నా కూడా తనది అనుకొని చేసిన సేవలను గుర్తించి,తమ్ముతోటి మిత్రుడు పంకెర్ల కుమారస్వామి యాదవ్ శ్రమశక్తిఅవార్డు ఈ ప్రభుత్వం ఇవ్వటం చాలా గర్వంగా ఉందని,నిజమైన కార్మిక నాయకుడికి చేరటం "చాలా" సంతోషంగా ఉంది అన్నారు. తదనంతరం శ్రమశక్తి అవార్డు గ్రహీత పంకెర్ల కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ..హనుమకొండ తాపి మేస్త్రిల సంక్షేమ సంఘంవారు తనకు ఘనంగా సన్మానం కార్యక్రమం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అట్లాగే తనమీద నమ్మకాన్ని, విశ్వాసాన్ని, పెంచారని, మీకు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని చెప్పారు.భవన నిర్మాణ కార్మికులు, లేబర్ కార్డు తీసుకుని 5 సంవత్సరాల తరువాత రెన్యువల్ చేయించుకోవడం మరిచి పోతున్నారని అన్నారు. లేదా కార్డు పోగొట్టుకుంటున్నారని,దాని వల్ల వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు రావు అని చెప్పారు.ప్రతి కార్మికుడు మొదటి సారి లేబర్ కార్డు తీసుకున్న ప్రతిసారి ఎంత ఉత్సాహంగా తీసుకుంటారో, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శ్రీలత మాట నిలబెట్టి బస్సు తెచ్చే..

**ప్రజాపక్షం /నడికూడ:** నడికూడ మండల పరిధిలోని సర్వపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా కొత్త బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రామకృష్ణ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సర్పంచ్ పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో గవర్నమెంట్ పాఠశాలలో చదివి 10వ తరగతి ఉత్తీర్ణులైన మన గ్రామ బాల బాలికలకు ఫెల్ స్టేషన్ చేసి ప్రభుత్వ పాఠశాల గొప్పతనాన్ని వివరించారు. గ్రామంలో గత పది సం.ల నుండి బస్సు సౌకర్యం లేనందున కాలేజ్ కి వెళ్లే పిల్లలకు బతుకుదెరువు కోసం సిటీ వెళ్లే కార్మికులు ముసలి, గర్భిణీ స్త్రీలు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న మా గ్రామానికి బస్సు రావడానికి చేసిన కృషి ఫలించింది సర్పంచ్ పోటీకి ముందు ఇచ్చిన మాట నిలబెట్టి బస్సు తెచ్చే అని గ్రామస్తులు సంతోషించి అభినందించారు. ప్రజాప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. మహిళా సరపంచ్ అయినా భోగి శ్రీలత పట్టుదలతో చేసే పనులను చూసి ఎంపీడీవో రామకృష్ణ అభినందించారు.కొత్తగా వచ్చిన బస్సు డ్రైవర్, కండక్టర్స్ లకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దండు లక్ష్మ య్య, నడికూడ సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు, వార్డు సభ్యులు పార్టీ అధ్యక్షులు భోగి మనోహర స్వా మి, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, అంగన్వాడి టీచర్, సిఏ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెమలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ


**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2026 సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో పర్యావరణ సమతుల్యం పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేస్తూ రూపొందించిన పోస్టర్‌తో పాటు, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్క రూ ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరాన్ని వివరించే ప్రమాణ పత్రాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విశ్వ మానవ మనుగడకు పర్యావరణ సమతుల్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న అనేక పర్యావరణ సమస్యలకు పచ్చని చెట్లు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలు పరిష్కార మార్గమని తెలిపారు. భావితరాలకు పచ్చదనం ఆయువుపట్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు, ప్రకృతి సమతుల్యాన్ని కాపాడేందుకు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనే లక్ష్యాన్ని మన నుంచే ప్రారంభించాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వి. రామచందర్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి సహకరించిన కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి గారికి ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చింతగట్టు కెనాల్ గట్టు పొడవునా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుంటామని ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

## ప్రభాస్ నాయక్‌ను పరామర్శించిన

### ఉద్యమకారుల ఫోరం నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని సన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ తండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తేజవత్ సంతోష్ నాయక్ కుమారుడు తేజవత్ ప్రభాస్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం బాధిత కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండ ల అధ్యక్షులు ఎనగందుల శ్యామ్ సుందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులకు ఎల్లప్పుడూ



అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, మండల ఆర్గనైజర్ మంద యాకూబ్ రెడ్డి, చిన్నాల యాకయ్య, సుదగాని నర్సయ్య, ఎసిరెడ్డి మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన చేవెళ్ళ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని చేవెళ్ళ ఎంపీ కోండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయమండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సంఛర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, దశరథ్, దేవాదాయ టూరిజం పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఉల్లేంగుల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, లేతాకుల రంగారెడ్డి, తాళ్ళపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, శివకుమార్, సుధీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి ఘాట్ పార్కింగ్ స్థలాల వద్ద పారిశుద్ధ్య పనులు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత కాళేశ్వరంలో గత పన్నెండు రోజులుగా కొనసాగిన సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పార్కింగ్ స్థలాలలో పేరుకుపోయిన వ్యర్థాలు అపరిశుభ్రంగా మారి దుర్వాసన వ్యాపిస్తుండటంతో గురువారం గ్రామ పంచాయతి పారిశుద్ధ్య కార్మికులు వాటిని తొలగించి శుభ్రం చేసారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కారోబార్ సాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి కోరారు. మండలంలోని బురహన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఇన్‌చార్జి ఎంపిడిఓ కూచన ప్రకాష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఏడు ముఖ్యమైన ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవే శ పెడుతున్న ప్రతి పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల స్వయం సమృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసమే ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియామకాలు ...2026 నిబంధనలను బురహనపల్లి గ్రామంలో తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.

ప్రతి ఇల్లు తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదుల ఉమాదేవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారు లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్‌లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలన్నారు. కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని దిశానిర్దేశం చేశారు. నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏఎంఓ సుదర్శన మూర్తి, నవీన్ తదితరులు ఉన్నారు.

**పకడ్బందీగా జనగణన..**

జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జనగణన నిర్వహించాలన్నారు. జనగణన సిబ్బందికి అవసరమైన శిక్షణ, సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై జిలుగ విత్తనాలు

వ్యవసాయ అధికారి రాజేష్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** సబ్సిడీపై పచ్చి రొట్ట ఎరువులు అయిన జీలుగ విత్తనాలు ప్రభుత్వం అందిస్తుంది కావలసిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని శుక్రవారం రైతు వేదిక అల్లాదుర్గం వద్దకు వచ్చి కావలసిన రైతులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 50 సబ్సిడీ పై ప్రభుత్వం 30 కేజీల జీలుగ బస్తాను రూ.2453 అందిస్తుంది. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. ఒక రైతుకి ఒక బస్తా మాత్రమే ఇవ్వబడును తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/కొల్చారం :** మండలంలోని కొంగోడ్ గ్రామానికి చెందిన మన్నే శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఏడో వార్డు మెంబర్ యన్నారం యాదగిరి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఐదు రోజుల కార్యక్రమాల నిర్వహణ కోసం తన వంతు సాహాయంగా రూ. 4000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు అవసరమైన సమయంలో తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, అరణ్, ఏగొండ రాజు, ధరణి రాజు, తుపాకుల అశోక్, తుపాకుల మల్లేశం, గుర్రాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ ముగిసినా కదలని పశువైద్యుడు..!

బదిలీ ఉత్తర్వులను భేఖాతరు చేసున్న డాక్టర్

వైద్యుని వ్యవహార శైలి బాగో లేదని స్థానికుల ఆరోపణలు





**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువుల దవాఖానలో విధులు నిర్వహిస్తున్న పశువైద్యుడు డాక్టర్ మణికుమార్ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల క్రితం డిప్యూటేషన్ పై నిజాంపేట్ పశువుల దవాఖానకు వచ్చిన ఆయన డిప్యూటేషన్ గడువు ఈ ఏడాది ఏప్రిల్ 30తో ముగిసినట్లు సమాచారం. ఇదే సమయంలో జిల్లా ఉన్నతాధికారులు డాక్టర్ మణికుమార్ ను కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ గ్రామానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఆయన అక్కడికి వెళ్ళకుండా నిజాంపేట దవాఖానలోనే విధులు నిర్వహిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బదిలీ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ ఎలాంటి అధికారిక అనుమతి లేకుండా ఇక్కడే కొనసాగుతున్నారని, దీనిపై సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దవాఖాన ఇన్‌చార్జి డాక్టర్ సుధాకర్ దేశ్ ముఖ్ కూడా ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్న నేపథ్యంలో, బదిలీ అయిన వైద్యుడు ఇప్పటికీ అదే కేంద్రంలో కొనసాగడంపై పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పై విషయంపై వైద్యుడు మణికుమార్ ను "ప్రజాపక్షం" వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెబుతూ మాటలు దాటవేస్తున్నారు. మణికుమార్ పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో మరి.

## తెలంగాణ ఆశయాలకు తూట్లు... ప్రజల నమ్మకానికి ద్రోహం

10న గజ్వేల్ రానున్న కల్వకుంట్ల కవిత

టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి




**ప్రజాపక్షం/గజ్వేల్:** లక్షలాది మంది ప్రజల పోరాటం, ఉద్యమకారుల త్యాగాలు అధికార పార్టీల రాజకీయ ప్రయోజనాలకే పరిమితమై ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించినట్లు టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. గురువారం గజ్వేల్‌లోని ఇందిరా పార్కు చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రజలు ఆశించిన నీళ్లు, నిధులు, నియామకాల నినాదం అసంపూర్తిగా మిగిలిందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమ కారులు, నిరుద్యోగులు, రైతులు, యువత ఆశలు నెరవేరలేదని, మరోవైపు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ ఉద్యమ భావజాలాన్ని మరిచిందని, మరో పార్టీ ఇచ్చిన హామీలు గాలికొదిలిందని దీంతో తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోయినట్లు గుర్తు చేశారు. యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుండగా, అధికార పార్టీ ఉద్యోగాల భర్తీ పేరుతో ప్రకటనలకే పరిమితం కాగా, రైతులు పంటలకు గిట్టుబాటు ధర దక్కక ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందక ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు, సామాజిక న్యాయ సాధనకు, ఉద్యమకారుల గౌరవ పరిరక్షణకు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమనే భావన రాష్ట్రంలో రోజురోజుకు బలపడుతోందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజకీయ వ్యవస్థ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమ స్ఫూర్తిని పునరుద్ధరించే దిశగా టిఆర్ఎస్ పనిచేస్తోందని, ఇందులో భాగంగానే ఈనెల 10వ తేదీన ఆయా ప్రభుత్వాల వైఫల్యాలపై కవిత గజ్వేల్ నుండి ఉద్యమ బాటకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత ఉపాధి, రైతు సంక్షేమం, సామాజిక సమానత్వం లక్ష్యంగా గ్రామీణ స్థాయికి పార్టీని చేర్చి ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ రాజీలేని పోరాటం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వీరన్న, మాజీ ఎంపిటిసి నర్సిహులు, నేతలు నరేందర్ రెడ్డి, రాజు, కుమార్, హరీష్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో ఘన వ్యర్థాల నిర్వహణపై చర్చ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నర్లాపూర్ నందిగామ గ్రామలలో ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్ 2026 పై ప్రత్యేక గ్రామ సభ సమావేశలు నిర్వహించి నాలుగు రకాల చెత్త పై అనగా తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, సానిటరీ చెత్తపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఎస్ఐ ఆర్ వనకాల పనుల సంసిద్దత, ఉపాధి హామి, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేరి స్వప్న, బత్తుల స్వప్న, ఎంపిడిఓ రాజిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ రమ్య శ్రీ, ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ శరత్, ఇరిగేన్ ఏఈ స్వప్న, ఏఇఓ, స్వప్న, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ ముస్సేన్, ఉప సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి మౌనికకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ. 36వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును జిల్లా కాంగ్రెస్ అధికకార ప్రతినిధి బండారి గంగాధర్ చేతులమీదుగా అందజేశారు. ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు వరం లాంటివని, అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ నిధులు బాధితులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజీఆర్ యువసేన అద్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నాగరాజు, పిల్లి నర్సింలు, బోన్‌లింగం, కొత్తపల్లి నాగరాజు, పిల్లి సురేష్, పిల్లి నరేష్, రంగప్ప బాలరాజ్, ముంద్రాతి భాస్కర్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర క్షేత్ర అభివృద్ధికి విరాళం



**ప్రజాపక్షం/గజ్వేల్:** మండల పరిధిలోని దాచారంలో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర క్షేత్రానికి గజ్వేల్ బిఆర్ఎస్ నేత ఉడెం కృష్ణారెడ్డి రూ 25వేల విరాళం అందజేశారు. మాజీ మంత్రి హరీష్ రావు జన్మదింన పురస్కరించుకొని ఈ విరాళం అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్తలకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, కౌన్సిలర్లు, నేతలు గోలి మమత , ఆకుల దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సర్పంచ్ నీరుడి తుల్చమ్మ భిక్షపతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములై సంరక్షించే బాధ్యత అందరిదని గ్రామ సర్పంచ్ నీరుడి తుల్చమ్మ భిక్షపతి అన్నారు. గురువారం అచ్చంపేట గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నీరుడితుల్చమ్మ బిక్షపతి. ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. అనంతరం పర్యావరణాన్ని సంరక్షించాలని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త చెదారాలు లేకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రం పాటించాలన్నారు. దీంతో పర్యావరణం పరిరక్షించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ శాఖల అధికారులు పర్యావరణం తాగునీటి పరిసరాల శుభ్రత ఐ క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అంజిరెడ్డి,ఫారెస్ట్ అధికారులు సిద్ధం సింగ్,గ్రామ కార్యదర్శి శ్రావణి సింధుజ. ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ప్రవీణ్, ఆంజనేయులు, కృష్ణ, లక్ష్మి , నర్సమ్మ పార్వతమ్మ, ఏఈఓ దుర్గ ప్రసాద్, పోలీస్ సిబ్బంది మోహన్, యాదగిరి, అంగన్ వాడి టీచర్ జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సహాయకురాలి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్‌లో ఆదర్శ బాలికల వసతి గృహంలో వంటమనిషికి సహాయకురాలి పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఒ సైదులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఈ పోస్టుకు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మద్య వయస్సు గల మహిళ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఖరీఫ్‌లో సీజన్‌లో సన్న రకాలు సాగు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వానా కాలం వరి సాగులో సన్న రాకాలకు ప్రధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఇటీక్యాలలో రైతులకు ఖరీఫ్ పంటల సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న వరి రకాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నందున వాటి సాగుపై రైతులు దృష్టిసారించాలని కోరారు. అలాగే రసాయన ఎరువులపై పూర్తిగా ఆధారపడకుండా సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులను వాడాలన్నారు. దీంతో భూమిలో సారం పెరిగి అధిక దిగుబడులు సాధించడంతో పాటు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోచ్చని సూచించారు.

## దశదిన కర్మలో బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి గ్రామ కమిటీ కోశాధికారి పగడాల వెంకట్ రెడ్డి తల్లి పగడాల లక్ష్మి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు గురువారం దశదిన కర్మకు కమలాపురం గ్రామంలోని వారి స్వగృహం లో దశదిన కర్మకు బిఆర్ఎస్ పార్టీనాయకులు హాజరై వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మి చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతించాలని శ్రద్ధాంజలి గటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా జంపన్న మండల మాజి అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, తాటి కృష్ణ రాజు యాదవ్, బడిశా నాగ రమేష్ మాజి ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, చల్లగురుగుల తిరుపతి, మాజీ మంగపేట మండల షోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి వీరగాని బాలకృష్ణ, గోమాస చందర్ రావు, పార్టీ సీనియర్ నాయకులు బానోత్ వసూరామ్ నాయక్, రాజేష్ బీస్ సాంబయ్య, లీల కృష్ణ వంగేటి వెంకట్ రెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'దోస్త్' ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం

### తారా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ప్రవీణ



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో దోస్త్ ద్వారా డిగ్రీలోని వివిధ కోర్సులలో ఆడ్మిషన్లు పొందుటకు దోస్తు మూడవ దశ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఇది చివరి అవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొపెసర్ ప్రవీణ తెలిపారు. తారా ప్రభుత్వ కళాశశాల సంగారెడ్డిలో డిగ్రిలో అడ్మిషన్లకై దోస్త్ ద్వారా రెండవ దశలో సీట్లు వచ్చిన వారు తమ సీటును రిజర్వేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ నెంబర్ల ద్వారా గాని మీసేవ ద్వారా గాని రేపటి లోపు సెల్ఫ రిపోర్టింగ్ చేసుకోవాలని లేనిచో వారి సీటు రద్దవుతుందని తెలిపారు. తారా కళాశాల తెలంగాణలోని ఉన్నతమైన పది కళాశాలలో ఒకటని , ఈ కళాశాలలో బి.ఎ, బిస్సీ లైఫ్ సైన్సెస్ ,బి. ఎస్సీ పిజికల్ సైన్సెస్ ,బిసిఏ. బి.బి.ఎ ,బికాంప్యూటర్ కోర్సులతో పాటు ఉపాదిని కల్పించే బికాం, (బి.ఎస్.ఎస్.ఐ)బి.బి.ఏ (రిటైలింగ్) ,భిఫార్మాసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఈ కోర్సులను బోదించడానికి అత్యధిక అనుభవము కలిగిన అద్యాపక బృందం అందుబాటులో ఉందని తెలిపారు. దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 15వ తేది వరకు ఉందని డిగ్రీ చదివే విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాదాన్యతను ఇచ్చి అడ్మిషన్ పొందాలని తెలిపారు. దోస్తుత ద్వారా డిగ్రిలో ఆడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశం అని విద్యార్థులు దీనిని గమనించి తారా కళాశాలలో మూడవ దశ అడ్మిషన్లతో మొదటి ప్రాదాన్యతను ఇవ్వాలని తెలిపినారు. ఏవైన సందేహాలు ఉంగే అభ్యర్థులు నేరుగా కళాశాలను సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌ను యుటి చేస్తే మహోద్యమం తప్పదు

### తెలంగాణ రాష్ట్ర డెమోక్రటిక్ ఫోరం డిమాండ్



**ప్రజాపక్షం/సిద్దిపేట:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కబలించే ప్రయత్నం చేస్తుందని, ఈ ప్రయత్నాలను కేంద్రం తక్షణమే విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేయకతప్పదని తెలంగాణ రాష్ట్ర డెమోక్రటిక్ ఫోరం నేతలు వెల్లడించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఫోరం ప్రతినిధి జి.తిరుపతిరెడ్డి అధ్యక్షత జరిగిన కేంద్ర ప్రభుత్వం యుటి ఆలోచనకు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ డెమోట్రిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వినాయకరెడ్డి, న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకులుజెవి చలపతిరావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వేణుగోపాల్, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి, టిజెఎసి చైర్మన్ పాపయ్య, టిడబ్లుజెఎ జిల్లా అధ్యక్షులు రంగాచారి,తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు పాల్గొని మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు కలసి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను తెలంగాణ రా ష్ట్రం నుండి వేరు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు.ఇందుకోసం కేంద్రం వ్యూహారచన చేస్తుందన్నారు. హైదరాబాద్ ను రెండో రాజధాని చేయటం సాధ్యం కాకపోతే కేంద్రపాలిత ప్రాంతంగా మార్చె కుట్ర జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తెలంగాణ కేంద్రం ప్రతిపాదన పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఎది చెపితే రేవంత్‌రెడ్డి పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు హైదరాబాద్‌ను కబలించే కుట్ర చేసిన ప్రజలుప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** జూన్ 4 . పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యతని పట్టణంలోని ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం చేసేందుకు తగు చర్యలు తీసుకుందామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాక్రమంపై వార్డు ఆధికారులతో, కౌన్సిర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 వార్డులో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులోని డ్రేనేజీలను , రోడ్డు శుభ్రంగా ఉంచడం, చెత్తను తొలగించి అక్కడ బ్లీచింగ్ చల్లాలని సూచించారు. పట్టణంలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండ తగు జాగ్రత్తలు తీసుకొవాలని తెలిపారు. తడి చెత్త , పొడి చెత్త వేరు వేరుగా చేసి మున్సిపల్ బండికి ఇవ్వాలని ప్రజలను కొరారు. సాలిడ్ వేస్టుమేనేజ్మెంట్ చట్టం ప్రకారం చెత్తను నాలుగు విభాగాలుగా వేరు చేసి మున్సిపల్ వాహానానికి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ పద్మ, కౌన్సిలర్లు అనూష, మంజుల, రమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ములుగు:** ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 4, 5 వార్డులలో వార్డు సభలను ఆయా వార్డుల గౌరవ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ భిక్షపతి, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మన ఇల్లు శుభ్రంగా ఉంటే మన వాడ శుభ్రంగా ఉంటుంది. మన వాడ శుభ్రంగా ఉంటే మన పట్టణం శుభ్రంగా ఉంటుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నివారించేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలను పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో విద్యుత్ సమస్యలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు వార్డు సభలు ఒక వేదికగా నిలుస్తాయని, ప్రజా పాలన లక్ష్యాలను సాధించేందుకు ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో మరో ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేయాలి

### ఎమ్ఆర్‌పిఎస్ జాతీయ నాయకుడు యాదగిరి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్ హై స్కూల్ ఊర్లో ఉండడంతో రోడ్డు ఇరు వైపులా ఉన్న చదువుకునే ఐదో తరగతి వరకు ఉన్న పిల్లలకు నేషనల్ హైవే రోడ్డుతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను స్కూల్ కు పంపించి పనికి పోయి స్థితిలో లేకపోవడం దీంతో పిల్లలే రోడ్డు దాటుతూ బ్రిడ్జ్ మార్గంలో వెళ్లడంతో వాహనాలు రాకపోకలతో పిల్లలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆయన అన్నారు. దరిపల్లి రూట్ లో ఉన్న బ్రిడ్జి నుండి వెళ్లాలంటే వర్షాకాలం నీటి నిల్వ ఉంటుందని ఈ రకంగా వెళ్దామన్నా పిల్లలకు ఇబ్బందికరంగా ఉంది కాబట్టి తక్షణమే ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు ఇరవైపులా పిల్లల విద్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే నూతన ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి పిల్లలకు విద్య అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముప్పిరెడ్డిపల్లి కార్యదర్శిగా ప్రియాంక బాధ్యతలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జక్కుల ప్రియాంక గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో కార్యదర్శిగా పనిచేసిన స్వామి గౌడ్ తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి గ్రామానికి బదిలీ కాగా మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్న ప్రియాంక బదిలీపై ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చినట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు త్వరితగతిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## బడిబాట కార్యక్రమం




**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్లకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులతో వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పౌష్టికాహారం, ఉచిత యూనిఫామ్ లు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికే బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా

**ప్రజాపక్షం /హత్నూర :** ధాన్యం కొనుగోలు చేయాలంటూ హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం రైతులు ధర్నా ,రస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవాబ్‌పేట గ్రామానికి చెందిన కొనుగోలు కేంద్రంలో గత ఇరవై రోజులుగా దాన్యం ఉన్నా దాన్యానికి తూకం వేయకుండా అటు అదికారులు ,ఇటు నిర్వాహకులు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చేస్తున్నారు. సాయంత్రం కాగానే ఆకాశం మేఘావృతమై ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితిలో రైతన్నలు బిక్కు, బిక్కు మంటూ రోజులు గడుపుతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట గ్రామానికి చెందిన రైతులు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న 21 రకాల వస్తువులతో కూడిన విద్యా కిట్,అల్పాహార పథకం,మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రూ.6,000 రవాణా భత్యం, వివిధ రకాలస్కాలర్‌షిప్‌లు తదితర సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ మాట్లాడుతూ, చిన్నతనం నుండే పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు కుటుంబాలు అధికంగా ఖర్చు చేస్తున్నాయన్నారు.అయితే ఉన్నత విద్య అవసరమైన సమయంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని,ప్రైవేట్ పాఠశాలల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని పిల్లల భవిష్యత్తు కోసం పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ వంటి పొదుపు పథకాలలో పెట్టుబడి పెడితే వారి ఉన్నత విద్యకు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల అన్నారం ప్రధానోపాధ్యాయులు హట్కర్ రతన్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన వేదికలుగా మారాయని, విద్యతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవిత నైపుణ్యాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు,అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు విద్యార్థుల చదువుకు ఎంతో తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసి,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ పర్శవేన సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి,సిఆర్పీలు బానయ్య, సతీష్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ రతన్ సింగ్,వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి, ఇసుక తరలింపుపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ కె. హరిత



ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : సరైన అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలింపు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె హరిత హెచ్చరించారు. గురువారం కాగజ్‌నగర్ మండలం గన్నారం మాండవ, ఆరెగూడ, అనుకొడ గ్రామాల్లోని చెరువులను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నజ్రుల్ నగర్ విలేజ్ నెం.12 గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తనిఖీ చేశారు. వాటికి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించడంతో ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎవరైనా అక్రమంగా మట్టి లేదా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రవాణా చేపట్టే ముందు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


### తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్




**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం డివిజన్ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ అంగడి స్థలంలో 1,2,3 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. 200చదరపు గజాల స్థలంలో ఇల్లు నిర్మాణం చేసే వారు తప్పకుండా ఇంకుడు గుంత నిర్మాణం చేయాలని, ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు భూసాని జయమ్మ ఉప్పలయ్య, తూర్పాటి రవి, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, మేనేజర్ కట్టస్వామి, వార్డు ఆఫీసర్లు పట్టాభి, కనకరాజు, వెంకన్న, ఉమేష్, మీనేశ్వర్, ముస్తాఫా, రవీందర్, పవన్ కళ్యాణ్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరకర పోస్టర్ల వ్యవహారాన్ని ఖండిస్తున్నాం

### ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై జరుగుతున్న దుష్ప్రచారం దుర్మార్గమని, ఈ దుష్ప్రచారాన్ని, ఆయనపై వెలిసిన అభ్యంతర పోస్టర్ల వ్యవహారాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ తీవ్రంగా ఖండిస్తుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఈటల రాజేందర్ కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కొందరు రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరితంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు ఈటల ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనే ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య ముదిరాజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జినుకుల కొమ్మాలు ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు నీరటి సదానందం ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల నరహరి ముదిరాజ్ , జిల్లా కార్యదర్శి ఈర్ల నరసింహారాములు ముదిరాజ్ ,జిల్లా నాయకులు నాయిని వేణు ముదిరాజ్, జిల్లా యువత కార్యదర్శి పల్లె రమేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు దుగ్గొండి నెదురు రాజేందర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దేగల కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి కన్నుమూత



ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి ఏరియాలోని సింగరేణి ఎస్‌అండ్‌పిసి విభాగంలో జూనియర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బతారి చంద్రమౌళి ఆకస్మికంగా మృతి చెందారు. బుధవారం రాత్రి ఆయనకు అకస్మాత్తుగా తీవ్ర ఆయాసం రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక డిస్పెన్సరీకి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. చంద్రమౌళి మరణ వార్త తెలిసిన వెంటనే సహోద్యోగులు, అధికారులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, సహృదయ స్వభావంతో అందరి మన్ననలు పొందిన ఆయన మరణం సింగరేణి ఉద్యోగ వర్గాల్లో విషాదాన్ని నింపింది. ఈ వార్త తెలుసుకొని పలువురు సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సహోద్యోగులు ఆయనకు నివాళులు అర్పించారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలో భాగంగా మెజారిటీ కార్యదర్శులు ఇతర ప్రాంతాలకు వెళ్లగా, కొత్తగా నియమితులైన కార్యదర్శులు ఆయా గ్రామాల్లో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. అయితే రెడ్లవాడ, తోపనపల్లి, మడిపల్లి గ్రామ పంచాయతీలకు ఇప్పటి వరకు కార్యదర్శులు జాయిన్ కాలేదని ఎంపిడిఓ కార్యాలయ అధికారులు తెలిపారు. మరోవైపు కౌన్సిలింగ్ ప్రక్రియలో గొల్లపల్లి, సూరిపల్లి గ్రామాలకు గతంలో పనిచేసిన కార్యదర్శులకే మరల అదే గ్రామాలు కేటాయించడం విశేషంగా మారింది. బదిలీల అనంతరం అజ్మీర్ మంగ్య నాయక్ తండాకు రం జిత్ కుమార్, అమీన్ పేట్‌కు ప్రియాంక, బంజరపల్లికి రాధిక, బొల్లికొండకు నీతూ, చంద్రుగొండకు సురేష్, దీక్షకుంటకు రాజబాబు, గొల్లపల్లికి అల్లావుద్దీన్, గుండ్లపల్లికి శ్యామ్, హరిచంద్ తండాకు పవన్ సాగర్, కస్న తండాకు అశోక్, లావణ్య వాగ్య నాయక్ తండాకు శ్రీనివాస్, మూడు తండాకు మధుకర్, ముదిగొండకు ఎన్ రాజు, నాగారానికి రాజేంద్ర ప్రసాద్, నక్కలగుట్ట తండాకు నవీన్, నెక్కొండ తండాకు మహ్మద్ ఆహ్మద్, పనికరకు చైతన్య, పత్తిపాకకు చిరంజీవి, పెద్ద కొరుపోలుకు సతీష్ కుమార్, పిట్టకాలుబోడు తండాకు సాంబరాజు, రామన్నకుంట తండాకు అవినాష్, రెడ్యా నాయక్ తండాకు రాజ్ కుమార్, సాయిరెడ్డిపల్లికి నాగరాజు, సీతారాంపురానికి రాజ్ కుమార్, ధ్మార్ తండాకు అరుణ్ కుమార్, వెంకట్ నాయక్ తండాకు నరేష్, వెంకటాపురానికి బాలకృష్ణలను నియమించినట్లు అధికారులు వెల్లడించారు. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానంద యధావిధిగా కొనసాగనున్నట్లు సమాచారం. అలాగే సూరిపల్లి గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన రవళి తిరిగి అదే గ్రామంలో కొనసాగనున్నారు. బదిలీలతో గ్రామ పంచాయతీ పరిపాలనలో కొత్త ఉత్సవం నెలకొంటుందని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యదర్శులు కృషి చేయాలని అధికారులు సూచించారు. మండలంలోని మిగిలిన గ్రామాలకు కూడా త్వరలోనే పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులోకి వస్తారని ఎంపిడిఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## గ్రామాల్లో సౌకర్యాలు కల్పించాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** గ్రామపంచాయతీలలో సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందుల లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ రవీంద్రనాథ్ అన్నారు.గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబట్ పల్లి,పెద్దంపేట, ఎనకపల్లి, రాపెల్లి కోటలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ రవీంద్రనాథ్ మాట్లాడుతూ పంచాయతీలలో ప్రతీరోజు పారిశుద్ధ్యం, కాలువ పూడిక తీత, ముళ్ల పొదల తొలగింపు, వీధి దీపాల ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఓటర్ల జాబితా, ప్రత్యేక సమగ్ర సవరణపై అర్హులైన పౌరులు ఓటర్ల జాబితా నుండి తప్పిపోకుండా, మరణించిన, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించడం వంటి ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఉపాధిహామీ ఏపిఓ శ్రీనివాస్, వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్ ఏఈఓ, ఏఈఈ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం



ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఓ రోగికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్లు విక్రమ్, నరేష్, అనస్థీషియా విభాగానికి చెందిన డాక్టర్లు మధుకర్, రామ్ మైత్రి, ఓటీ విభాగం ఇన్‌ఛార్జ్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో అత్యంత నైపుణ్యంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్) మధు కుమార్ మాట్లాడుతూ శస్త్రచికిత్సలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన స్ట్రైకర్ ఇంప్లాంట్స్‌ను వినియోగించినట్లు వెల్లడించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితో ఏరియా ఆసుపత్రిలో వివిధ రకాల ప్రత్యేక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.